**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.07.2018.**

# సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ మరియు కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్

విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌గా భాద్యతలు చేపట్టిన శ్రీ ద్వారకా తిరుమలరావు గారు ది.21.07.2018న సూర్యారావుపేట పోలీస్ స్టేషన్, కోర్టు మానిటరింగ్ సిస్టమ్(సి.ఎమ్.ఎస్), సెంట్రల్ డిటెన్షన్ అండ్ ఇంటరాగేషన్ సెల్ (సి.డి.ఐ.సి) టాస్క్‌ఫోర్సు మరియు కమాండ్ కంట్రోల్ విభాగాలను సందర్శించడం జరిగింది

ఈ నేపథ్యంలో సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ కౌంటర్ పనితీరు అడిగి తెలుసుకుని పోలీస్ కమీషనర్ గారు సంతృప్తి చెందారు, సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ ఆవరణంలో పోలీస్ కమీషనర్ గారు మొక్కలు నాటడం జరిగింది.

అనంతరం కోర్టు మానిటరింగ్ సిస్టమ్ (సి.ఎమ్.ఎస్)లో పనిచేస్తున్న సిబ్బంది పనితీరును, సెంట్రల్ డిటెన్షన్ అండ్ ఇంటరాగేషన్ సెల్ (సి.డి.ఐ.సి) ఆరెస్టు ముద్దాయిల డేటా ఎంట్రీచేయు విధానం మరియు టాస్క్‌ఫోర్సు సిబ్బంది పనితీరును మరియు కమాండ్ కంట్రోల్‌లోని సిసి టీవిలను, సోదనా మొబైల్ వాహనాల పనితీరును పోలీస్ కమీషనర్ గారు అడిగి తెలుసుకుని పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి తగిన సూచనలు మరియు సలహాలు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐపిఎస్ గారు, లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి, ఇంఛార్జ్ లా & ఆర్డర్ 2 డి.సి.పి శ్రీ నవాబ్ జాన్ గారు, తదితరు పాల్గొన్నారు.

-- xx --